# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

సోమవారం | 11 డిసెంబర్ 2023 | పేజీలు 8


## శ్రీ శక్తి పీఠాన్ని సందర్శించిన తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**

మండలంలోని రాయలచెరువు సమీపంలో ఉన్న శ్రీ శక్తి పీఠాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఏవి ధర్మారెడ్డి ఆదివారం సందర్శించారు ఈ క్రమంలోనే అర్చకులు పీటం లోని శ్రీ ముత్యాలమ్మ, శ్రీ మరకత శక్తి కాళికా దేవి, శ్రీ కూష్మాడదేవి తో పాటు దర్శించుకున్నారు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చేత ప్రసాదలను అందించారు అలాగే కొట్టాలని పీఠాదిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి స్థానిక పీఠాధిపతి రమ్యానంద భారతి స్వామి నుంచి ఆశీర్వాదాలు పొందారు అనంతరం పీఠం విశిష్టతను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో పేటియం కార్యదర్శి శ్రీకాంత్ కార్య నిర్వహణ అధికారి వేణుగోపాల్ ప్రతినిధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయం

## పునర్నిర్మాణం పనులు వేగవంతం చెయ్యండి

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం దేవాలయమైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయము పునర్నిర్మాణ పనులను ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మమైన ఏడు కోట్ల నిధులతో శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయము పున్న నిర్మాణ పనులు గత 30 రోజులుగా ఆగిపోవడంపై ...2లో...

**రోజుకో కొత్త రకంగా పుట్టుకొస్తున్న సైబర్ నేరాల పట్ల**

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి**

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:**

ఆధునిక జీవనశైలిలో భాగంగా ప్రతి రోజు ఒక కొత్త రకం సైబర్ నేరాలు పుట్టుకొస్తున్నాయని మెట్రోపాలిటన్ నగరాల్లో మరీ ఎక్కువగా జరిగే సైబర్ నేరల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఉదాహరణకు నకిలీ టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా లేదా కొరియర్ కంపెనీ నుండి ఒక వ్యక్తికి తెలియని నంబర్ నుండి రికార్డ్ చేయబడిన కాల్ వస్తుంది అతను లేదా ఆమె మొబైల్ నంబర్ త్వరలో ట్రాయ్ పద్దతి ప్రకారం లేదని, మొబైల్ నంబర్‌కు ఉగ్రవాద సంబంధాలు ఉన్నట్లు గుర్తించబడిందని హవాలా ఆపరేటర్ల ద్వారా కొంత డబ్బు వ్యక్తి ఖాతాలో జమ చేయబడిందని కావున నెంబర్ కు గల సేవలు త్వరలో నిలిపివేయబడుతుందని కాలర్ ద్వారా తెలియజేస్తారు. సేవలు ఆగకూడదు అంటే నంబర్ నైన్ క్లిక్ చేయమని చెబుతారు. ప్రామాణికత కోసం ప్రశ్నించినప్పుడు, కాల్ చేసిన వ్యక్తి లక్ష్యాన్ని స్కైప్ కాల్‌లో రమ్మని అడుగుతాడు అతను లేదా ఆమెను డిజిటల్‌గా అరెస్టు చేస్తామని తెలియజేస్తూ వెంటనే, కాలర్ కు సి బి ఐ ఆదాయపు పన్ను వంటి భద్రతా సంస్థల నుండి నకిలీ నోటీసును ఆన్లైన్ లో పంపుతారు. ఆ తర్వాత, మోసగాళ్లు కాలర్ పట్ల సానుభూతి పేరుతో, సహాయం చేస్తామని ధృవీకరణ వేషంలో బ్యాంక్ వివరాలను తీసుకొని నకిలీ ప్రభుత్వ ఖాతా నంబర్‌లో కొంత డబ్బు వేయమని వారు జమ చేసిన డబ్బును రెండు మూడు రోజుల్లో మొత్తాన్ని తిరిగి ఇస్తామని మోసం చేస్తారు. పోలీసుల ప్రకారం ఫీడెక్స్ అనే కంపెనీ కొరియర్ కంపెనీ ఏజెంట్లుగా నటిస్తున్న మోసగాళ్లు ఇదే పద్ధతిని ఉపయోగిస్తున్నారు. ఈ రకమైన సైబర్ మోసం గత ఆరు నెలలుగా నమోదౌతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటన లో తెలిపారు. పై తెలిపిన విధంగా మీరు ఏదైనా కాల్‌ను పంది ఉంటే వారి మోసపూరిత మాటలకు మోసపోకుండా వెంటనే మీ పోలీస్ స్టేషన్ లో కానీ సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయండి లేదా పోర్టల్‌ని సందర్శించవలసిందిగా జిల్లా ఎస్పీ సూచించారు.



**కాంట్రాక్ట్ కార్మికులందరినీ**

# విధుల్లోకి చేర్చుకోవాలి : రాధాకృష్ణ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**




ఎంపికైన కాంట్రాక్టు కార్మికుల కార్యవర్గం

గోవిందరాజస్వామి సత్రాలలో పనిచేస్తున్న టిటిడి కాంట్రాక్ట్ 54 మంది కార్మికులను అకస్మాత్తుగా విధుల నుంచి తొలగించడం దుర్మార్గమని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకొని ఏదో ఒక ప్రాంతంలో ఉపాధి కల్పించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్ చేశారు. టిటిడిలో కాంట్రాక్ట్ కార్మికులుగా వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని, అనేక సమస్యలతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక ఇబ్బందులు పడుతున్న వారికి నెలవారి జీతం రెగ్యులర్ గా రావడంలేదని, వీరికి ఈఎస్ఐ -పిఎఫ్ సౌకర్యం లేదని, వీరి సమస్యలన్నింటినీ టీటీడీ యాజమాన్యం పట్టించుకోవాల న్నారు. కొంతమందిని శ్రీ లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ లో కలిపారని కొంతమంది ని కలపకుండా ఇబ్బందులు పాలు చేస్తున్నారని, కాంటాక్ట్ కార్మికులకు రకరకాల జీతాలు రకరకాల పేర్లతో రకరకాల సంభావనల పేరుతో అనేక రకాల జీతాలు టీటీడీలో ఉన్నాయని ఇది సరైనది కాదని హెచ్చరించారు. కార్మికులను విధుల్లోకి తీసుకోలేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అలాగే కార్మికులందరికీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గోవిందరాజ స్వామి సత్రాలలో పనిచేస్తున్న 54 మందితో కమిటీని ఏర్పాటు చేశారు.

**నూతన కమిటీ ఎంపిక :** టిటిడి కాంట్రాక్టు కార్మికులు గౌరవ అధ్యక్షులుగా ఎన్.డి రవి, గౌరవ సలహాదారుగా సిహెచ్ శివకుమార్, అధ్యక్షురాలు కె.ద్రాక్షాయని కార్యదర్శి కే అరుణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి.సరిత, కోశాధికారిగా ఎన్ శివమ్మ, ఉపాధ్యక్షులుగా ఏ గంగులమ్మ, గీత, పి వనజ, ఏం గీత, సహాయ కార్యదర్శిలు ఎన్ వెంకట రత్నమ్మ, పి జ్యోతి, లక్ష్మమ్మ, ఏం సరిత, సి అమ్ములు. 15 మందితో సమితి సభ్యులుగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

**గోవింద నగర గ్రామంలో చేతబడులు చేస్తూ**

## పశువులు ప్రాణాలు తీస్తున్న కేటుగాళ్లు

**వి.కోట, మేజర్‌న్యూస్:**



చిత్తూరు జిల్లా వి.కోట మండలం పట్రపల్లి కొత్తూరు గోవింద్ నగర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మూగు జీవాలుకు చేతు బడులు చేస్తూ ప్రాణాలు తీస్తున్న వైనం గోవింద్ నగర్ గ్రామంలో బట్టబయలైంది వివరాల్లోకెళ్తే గోవింద నగర గ్రామంలో కొంతకాలంగా మూగజీవులుకి చేతుబడులు చేసి మూగజీవుల ప్రాణాలను తీయడం జరుగుతోంది గోవింద్ నగర్ గ్రామానికి చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి జీవనాధారం కొరకు ఆవులు పెంచుకుంటూ వాటి ద్వారా వచ్చే పాలను అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. కొన్ని రోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు మూగజీవులు ఉండే స్థలంలో చేతుబడి చేసి ఆ స్థలంలో నిమ్మకాయలు, పసుపు కుంకుమ కొన్ని వస్తువులు మూటుతో కట్టి మూగ జీవులు తినే పశుగ్రాహంలో వేయడంతో రెండు రోజుల క్రితం రెండు మూగజీవులు చనిపోవడంతో ఆదివారం పాలు ఇచ్చే ఆవు ఒకటి చనిపోయింది. బాధితుడు లబోదిబోమంటూ సంఘటన స్థలానికి చేరుకోగానే ఆవు అప్పటికే మృతి చెందింది. ఆవులు పెంచుకుంటూ జీవనం సాగిస్తుంటే మా నోటిలో మట్టి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయం...

(మొదటిపేజీతరువాయి)

అధికారులు దృష్టికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు తెలియజేయడం జరిగింది. సూపర్డెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏఈలు అందరూ వచ్చి పనులను పరిశీలించినారు. కాంట్రాక్టర్లు మాకు సహకరించగలరని ఇంజనీరింగ్ శాఖ అధికారులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులుకి తెలియజేశారు. వెంటనే కాంట్రాక్టర్ను పిలిపించి పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ దేవాలయము శ్రీకాళహస్తి పట్టణానికి ప్రతిష్టాత్మమైన తెలియజేశారు. ఈ యొక్క విషయాన్ని కూడా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్టర్లు పిలిపిచ్చి పనులు వెంటనే చేసే విధంగా లేక కాంటాక్ట్ రద్దుచేసి విధంగా జరుగుతుందని తెలియజేశారు. ఎట్టి పరిస్థితులైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయము పునర్నిర్మాణ పనులను ఈ వైకుంఠ ఏకాదశికి పూర్తి చేసి విధంగా చర్యలు చేపట్టామని తెలియజేశారు. అయితే పునర్నిర్మాణ పనులు నాలుగు లేయర్ల పనులను ఒకేసారి చేసే విధంగా కార్మికులు,యంత్రాలని ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. ఈ విధంగా ఈ విధంగా ఏర్పాటు చేయకపోతే ఈ వైకుంఠ ఏకాదశికి పనులు పూర్తి కాదని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ సీసీ పుల్లయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నమ్మ, ఏఈ కిషోర్ కుమార్, స్థపతి కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, మరియు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొగట వీర క్షత్రియ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా తొగట వీర క్షత్రియ సేవా సంఘం 2024 క్యాలెండర్ ను రాష్ట్ర తొగట వీర క్షత్రియ సేవా సంఘం అధ్యక్షుడు మోడెం వీరాంజనేయ ప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సురవరం శ్రీలత ఆవిష్కరించారు. ఆదివారం పెద్దమల్లెల గ్రామపంచాయతీ లోని మధవరాయ స్వామి ఆలయం దగ్గర మండల గౌరవ అధ్యక్షులు నూలు పెద్ద రెడ్డప్ప, పురం మల్లయ్య ఆధ్వర్యంలో కార్తీక వన భోజన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొగట వీర క్షత్రియ కుల ప్రజల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు మంద పల్లి బాబు, గారు, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు బొమ్మల వెంకటరత్నం, నాయకులు ప్రేమనందం దొండ్ల యుగేష్, సిబ్బాల వెంకటరమణ, కుల సంఘాల నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

## కట్టమంచి రామలింగారెడ్డికి ఘన నివాళి

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

కట్టమంచి రామలింగారెడ్డి జయంతి సందర్భంగా తెలుగు సాహిత్య సారస్కతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఆయనకు ఘననివాళులు ఆదివారం అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షలుపి. తులసినాధం నాయుడు మా ట్లాడుతూ... బహుముఖప్రజ్ఞాశాలి, మేదావి, విద్యావంతుడు అయిన సి ఆర్ రెడ్డి మన జిల్లా వాడు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయిన విద్యార్థి దశ లోనే పుస్తకాలు రచించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప నరేంద్ర, డా. రజని, అవిలాల శ్రీధర్, చిరంజీవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండప నిర్మాణానికి జిజేయం ట్రస్ట్ ఆర్థిక సాయం

### - జి జె ఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ గురుజాల జగన్మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

చిత్తూరు నగరం లోని స్థానిక రెండవ డివిజన్ కు చెందిన ముకంబట్టు నందుగల వినాయక స్వామి ఆలయం ను స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు రెండవ డివిజన్ ఇంచార్జ్ ఉదయ్ కుమార్, నిత్యానందం, గోపి అభ్యర్థన మేరకు ఆదివారం జి జే యం ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్మోహన్, ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు సందర్శించారు. ఇందులో భాగంగా ఆలయ అవరణలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణానికి జి జే యం ఏడు లక్షల యాబై వేల రూపాయల ఆర్థిక సాయం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ,నాగరాజు, మణి హరి కార్తీక్ గ్రామస్తులు పాల్గొన్నారు.



వినాయక స్వామి ఆలయం అవరణలో గల కళ్యాణ మండపంను సందర్శించిన జి జే యం ట్రస్ట్ చైర్మన్ గురజాల జగన్మోహన్, ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మాజీ మంత్రి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:**

ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టి రాష్ట్రాన్ని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అవినీతిమయం చేసిందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పెద్దపంజాణి గ్రామపంచాయతీ పరిధిలోని బెరపల్లి, పంజానిసత్రం, భద్రాచలం, దేవిరెడ్డి పల్లి, రాచపల్లి,బొమ్మలకుంట పెద్దపంజాణి గ్రామాల్లో ఆదివారం అమరనాథరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పెద్దపంజాణి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అదః పాతాళానికి నెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్న కష్టనష్టాలు అన్ని ఇన్ని కావన్నారు. రాష్ట్రంలో రోడ్లు, పరిశ్రమ సేవారంగం, ఉద్యోగరంగం అభివృద్ధి చూస్తే అట్టడుగున స్థాయిలో ఉన్నాయని చెప్పారు. ఇసుక మాఫియా, భూమాఫియా, ప్రభుత్వ భూముల ఆక్రమణకు వైకాపా ప్రభుత్వంలో అంతులేదన్నారు. రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందని,ప్రజల ధన, మాన, ప్రాణ ఆస్తులకు రక్షణ కరువైందని పేర్కొన్నారు.విద్యుత్ చార్జీలు ఏడుసార్లు పెంచడం, బస్సు చార్జీలు ఐదుసార్లు పెంచడం, వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించడం ద్వారా వైకాపా ప్రభుత్వం రైతు మెడలకు ఉరితాడు వేసిందన్నారు. చెత్తపన్ను, ఇంటి పన్ను, నీటి పన్ను, మరుగుదొడ్ల పన్ను, గ్రీన్ టాక్స్, నీటి తీరువా వేయడం, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ప్రజలకు పెనుభారం అయిందన్నారు. మద్యపాన నిషేధం అని పేరుకు మాత్రమే చెప్పి కల్తీ మద్యం కొత్త బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో వైకాపా ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగాయని, వాటితో పాటు పెట్రోల్, డీజిల్, కరెంటు చార్జీలు పెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమావేశం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:**

శాసన మండలి సభ్యులు, చిత్తూరు జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కుప్పం నియోజకవర్గ వై.కా.పా ఇంచార్జి కే ఆర్ జె భరత్ ఆదేశాల ప్రకారం గుడుపల్లి మండలంలోని చీకటిపల్లి, సోడిగానిపల్లి గ్రామ పంచాయతీలోని కొంత మంది వన్నియకుల క్షత్రియ ముఖ్య నేతలతో ప్రధానమైన సమస్యలపై శ్రీ.ప్రసన్న రాళ్ళ గంగమ్మ దేవస్థానంలో ఆదివారం నాడు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కులంలోని సమస్యలను భరత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామన్ని తెలియజేసిన గుడుపల్లి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కో కన్వీనర్ రామ్మూర్తి తెలిపారు. అదేవిధంగా పార్టీ కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని తిరిగి పార్టీ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగ్గే విధంగా మన అధ్యక్షులు భరత్ చొరవ తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటాచలం, వెంకటేష్, సుబ్రమణ్యం, బాలకృష్ణ,శ్రీరాములు, యల్లప్ప, సురేష్, బీమప్ప, సెల్వరాజు,మురళి, మురుగేష్, మునిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి చికిత్స శిభిరం

**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:**



ఆదివారం బైరెడ్డిపల్లి జడ్ పి హైస్కూల్ నందు చెన్నె శంకర నేత్రాలయ మరియు మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిభిరం నిర్వహించారు..ఈ చికిత్సా శిభిరంనకు మండలం లోని ప్రజలు 70 మంది హాజరయినారు.కంటి శస్త్ర చికిత్స నకు 35 మంది ఎంపికయినారు వారికి ప్రఖ్యాతి గాంచిన చెన్నె శంకర నేత్రాలయ హాస్పిటల్ నందుఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుంది.వీరందరికి ఉచిత ప్రయాణం ,బోజనం, వసతి, మందులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేసారు. శస్త్ర చికిత్స లకు ఎంపికైన వారికి వారి సహాయకులకు మధ్యాహ్న భోజనం, తాగునీరు డా,రమణ సమకూర్చారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయడా,మురళి క్రిష్ణ,డా, శ్రీనివాసులు,డా రమణ, చంద్ర, చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.



### రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్న

## బోస్ ఆత్మీయ సమావేశం

### - వారం రోజుల్లో రాజకీయ నిర్ణయం..

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

పట్టణంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి సుభాష్ చంద్రబోస్ ఆదివారం ఉదయం ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సుమారు పెద్ద ఎత్తున ఆయన అభిమానులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్ వి ఎస్ బోస్ మాట్లాడుతూ... 1982లో కీర్తిశేషులు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి టిడిపికి ఎనలేని సేవలు అందించానని 2014 ఎన్నికల్లో టిడిపి తరపున నేను వైసీపీ తరపున అమర్నాథ్ రెడ్డి పై పోటీ చేయగా స్వల్ప మెజారిటీతో ఓడిపోయానని తిరిగి 2019 ఎన్నికల్లో టిడిపి ఆదేశాల మేరకు అమర్నాథ్ రెడ్డికి సహకారాలు అందించా నన్నారు. కానీ టిడిపి అధిష్టానం స్థానిక నాయకులు నా కష్టాన్ని విస్మరించారని, నేను ఆర్థికంగా చితికిపోయినా పదవులు రాకపోయినా ఏనాడు, నిరుత్సాహపడకుండా పార్టీ కోసం కష్టపడినా ఫలితం లేదన్నారు.తొందరలోనే రాజకీయంగా ఓ నిర్ణయం తీసుకుంటానని అందరి మద్దతు కావాలని కోరారు. ఏ పార్టీలో చేరతారని విలేకరులు ప్రశ్నించగా, అభిమానులు మరియు ప్రజలతో చర్చించి ఏపార్టీలో చేరుతానో తెలుపుతామన్నారు.కాగా సుభాష్ చంద్రబోస్ టిడిపి పార్టీ వీడితే కచ్చితంగా వైసీపీ పార్టీకి లాభం చేకూరుతుందని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## స్పందనను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



డయల్ యువర్ కమిషనర్, స్పందనను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుండి 11 వరకు డయల్ యువర్ కమీషనర్ 0877-2227208 నంబరుకు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలు తెలియ జేయవచ్చని సూచించారు. అలాగే ఉదయం 11 నుండి 12 గంట వరకు జరిగే స్పందన కార్యక్రమంలో ప్రజలు నేరుగా వచ్చి తమ పిర్యాదులు, అర్జీలు అందించవచ్చని తెలిపారు. ఈ స్పందనలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తారని, కావున స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

## లోక్ అదాలతో 537 కేసులు పరిష్కారం




**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

పుంగనూరు పట్టణంలోని కోర్టులో లోక్ అదాలత్ ద్వారా 32 సివిల్, 505 క్రిమినల్ కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం చేకూరుతుందని సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవరావు శనివారం తెలిపారు. న్యాయమూర్తులు కార్తీక్, సింధు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శివశంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్తీక లక్షదీపారాధన కార్యక్రమం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలో నేడు సోమవారం కార్తీక మాసం సందర్భంగా హిందు జాగరణ సమితి ఆధ్వర్యంలో కార్తీక లక్ష దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. పట్టణంలో వెలిసిన శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర దేవాలయం, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లోని పురాతన ప్రసిద్ధ కోనేరులో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు, సభ్యులు కోరారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**



కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలగుంట బీసీ కాలనీ వద్ద వలసిన బేతేలు షారన్ చర్చ్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఉదయం చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి అనంతరం శాంతియుత ర్యాలీ క్రిస్మస్ తాత కలిపి ఇచ్చారు. చర్చిలో చిన్నారులచే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చర్చికి వచ్చిన విశ్వాసములందరికీ కేకు మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి చర్చి పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ఆశీర్వాదం, బాబు, విశ్వాసకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుయాకి బెంచీలు వితరణ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



పేదలు ఆస్పత్రిగా పేరుగాంచిన రుయా ఆసుపత్రికి రోజురోజుకీ పెరుగుతున్న తాకిడిని దృష్టిలో ఉంచుకొని రోగుల సహాయార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ థియేటర్ బయట రోగి బంధువులు కూర్చోవడానికి వీలుగా బెంచీలు వితరణ చేశారు. ఆదివారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రభుకి 50వేల రూపాయలు విలువచేసే బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి లయన్స్ క్లబ్ లాంటి దాతలు ముందుకు వచ్చి పేద రోగులకు అవసరమైన బెంచీలను అందించడం రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆస్పత్రికి బెంచీలను వితరణగా ఇచ్చిన లయన్స్ క్లబ్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డా.సాయి ప్రసాద్, సెక్రటరీ డా.జయశంకర్, ట్రెజరర్ డా.సునంద కుమార్ రెడ్డి, డా.బాలాజీ, డా పార్థసారధి, డా.ఏ ఆర్ రెడ్డి పాల్గొన్నారు.

# సత్వ ఇన్ఫోటెక్‌తో ప్లెస్మెంట్స్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

Sattva INFOTECH The Choice of Excellence... ISO 27001:2013 & CMMI Level 3 Certified Company... CMMI

తిరుపతి కేంద్రంగా ఎటువంటి లాభాపేక్షను ఆశించకుండా డిగ్రీ, పిజీ చేస్తున్న అభ్యర్థులకు సాఫ్ట్వేర్ టెక్నాలజీపై మంచి పట్టు సాదించేలా చేసి ఉపాధి అవకాశాలను సత్వ ఇన్ఫోటెక్ అందిస్తుంది. అంతర్జాతీయంగా పెరుగాంచిన హెక్సావేర్ టెక్నాలజీ సంస్థ సత్వ ఇన్ఫోటెక్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్లెస్మెంట్స్ ద్వారా మంచి ప్యాకెజితో ఏదేని డిగ్రీ, పీజి, బిటెక్ పాసైన వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తోందని సత్వ ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్ కుమార్ కుప్పిరెడ్డి తెలిపారు. ఈ నెల 12న మదనపల్లి విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో 13న పుత్తూరు కార్వేటినగరం రోడ్డులోని ఎస్వి పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో ప్లెస్ మెంట్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాదిలో నిర్వహించిన ప్లెస్మెంట్స్ లో 17 కళాశాలలకు చెందిన వెయ్యి మందిలో 309 మందికి మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సత్వ ఇన్ఫోటెక్ వెబ్సైట్‌ను సందర్శించాలన్నారు.

### డిసెంబరు 12 నుంచి జనవరి 5వ తేదీ వరకు

# శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 12 నుండి 2024 జనవరి 5వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. సాధారణంగా ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందుగా శ్రీవారి సన్నిధిలో దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే ఈ అధ్యయనోత్సవం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను 25 రోజుల పాటు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో శ్రీవైష్ణవులు పారాయణం చేస్తారు. కాగా, తొలి 11 రోజులను పగల్‌పత్తు అని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజ నూత్రందాది, 24వ రోజున శ్రీవరాహస్వామివారి శాత్తుమోర, 25వ రోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

# సంక్షేమ పథకాలతో భవిష్యత్తుకు గ్యారెంటీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**



"బాబు ష్యురిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా, పుంగనూరు నియోజక వర్గ టీడీపీ ఇంచార్జీ చల్లా బాబు ఆదేశాల మేరకు, పుంగనూరు టీడీపి మండల అధ్యక్షుడు మాధవ్ రెడ్డి, జనసేన అధ్యక్షుడు విరుపాక్షిల ఆధ్వర్యంలో ఆదివారం పుంగనూరు మండలం సింగిరిగుంట పంచాయతీలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడడం జరిగింది. ఈ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకుని రాబోయే టిడిపి జనసేన ప్రభుత్వంలో అములు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు సి.వి రెడ్డి, కుమార్ జనసేన పుంగనూరు టౌన్ అధ్యక్షులు నరేష్, జిల్లా ప్రోగ్రామ్స్ కార్యదర్శి చైతన్య రాయల్, మండల ఉపాధ్యక్షుడు సుబ్బు, టీడిపి జనసేన నాయకులు హరీ నాయక్, బాలాజీ నాయక్, మురళి రాయల్, మంజు, దయాకర్, గంగాధర్, కృష్ణా నాయక్, వెంకటరమణలు పాల్గొన్నారు.

## గంగ జాతరపై గ్రామస్తులతో సమీక్ష సమావేశం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

కార్వేటి నగరం మేజర్ పంచాయతీ ఈనెల 19 ,20, గంగ జాతర సందర్భంగా గ్రామస్తులు, జాతర కమిటీ సభ్యులచే కమిటీ సమావేశం ఆదివారం స్థానిక రాముల వారి మందిరంలో సమావేశాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 గంగ జాతర సంబంధించి చాటింపు, 13 నుంచి 20 వరకు ప్రతిరోజు వివిధ వేషాలు వేయాలని గ్రామస్తులను కోరారు. 19 20 న గంగ జాతర విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమెజాన్, డొనేట్‌కార్ట్ సౌజన్యంతో అండగా ఉంటాం - జూలియన్ రాజు



**రేణిగుంట, మేజర్ న్యూస్:**

అమెజాన్, డొనేట్‌కార్ట్ సౌజన్యంతో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రేణిగుంట మండలం అనాసంపల్లి , మల్లీమడుగు గిరిజన కాలనీ లలోని తుఫాన్ బాధితులకు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్యంలో బియ్యం, పలు రకాల నిత్యావసర సరుకులు,దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేపట్టరు.గత వారం రోజులు గా ఏడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు కూలి పనితోనే జీవనం సాగించే నిరుపేదలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఇంతటి విపత్తు సమయంలో పేదలకు సహాయం చేసే బాధ్యతను చేయడం చాల అనందంగా సంతోషంగా ఉంది అని జూలియన్ రాజు తెలిపారు.ఆషా సంస్థకు ఇచ్చినందుకు డొనేట్‌కార్ట్, అమెజాన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డొనేట్‌కార్ట్, అమెజాన్ బృందం మాట్లాడుతూ... తుఫాన్ బాధితులకు నిరుపేదలకు గిరిజనులకు ఎల్లవేళలా మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ సుశీలమ్మ, గ్రామ పెద్దలు పురుషోత్తం రెడ్డి, మిథున్, ఆశా వర్కర్ ప్రభావతి,ఆషా సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు,ఆషా సిబ్బంది శ్రీనివాసులు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దిగాలంటే భయమేస్తోంది



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

రహదారి పక్కన దిగాలంటే భయమేస్తోందని వాహన సొద కులు వాపోతున్నారు. ఇది ఎక్కడంటే మండలంలోని పచ్చికాపలం-దేవళంపేట రోడ్డు. లోని కోమరగుంట సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న రోడ్డు దుస్థితి. ఈ రహదారి మార్గంగా రోజుకు వందలాది వాహనాలు రాకపోకలు జరుగుతుంటాయి. ఎదురెదురు వాహనాలు రోడ్డు పక్కకు దిగాలంటే ప్రమాదాలు పొంచి ఉంటాయని వాహన శోధకులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. వాహనాలను పక్కకు తప్పించాలంటే రోడ్డు ఇరువైపులా కోతకు గురవడంతో వాహనాలను దింపడానికి భయపడుతున్నట్లు పలువురు తెలియజేస్తున్నారు. రోడ్డు పనులను బాగు చేయించి వాహన శోధకులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. పెద్ద పెద్ద ప్రమాదాలు జరగకముందే అధికారులు సమస్యను గుర్తించి రోడ్డు పనులను ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

సూర్య

సోమవారం
11 డిసెంబర్2023

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు







**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో టిడిపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, లగడపాటి రాజగోపాల్, తిరుపతి మేయర్ శిరీష , వైకాపా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన టిడిపి ఎమ్మెల్యే డోలా మీడియాతో మాట్లాడుతూ. ఏపి రాష్ట్రంకు మంచి రోజులు రావాలని స్వామి వారిని ప్రార్ధించడం జరిగిందని, ఈ మధ్య కాలంలో ప్రాజెక్టుల నిర్వహణ చాలా అధ్వానంగా మారిందని, గతంలో వరద కారణంగా ప్రకాశం జిల్లాలోని గుమ్మకమ్మ ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయిందని, ఆనాడే గెట్లు ప్రమాదంలో ఉందని చెప్పాంమని, కానీ పట్టించుకునే వారే లేరని, దీంతో నీరు మొత్తం సముద్రం పాలైందని, రోడ్ల నిర్వహణ సరిగ్గా లేదని, గతంలో కంటే వరద భాధితులకు నష్ట పరిహారం తగ్గించారని, మత్స్యకారులకు వేట వెళ్ళలేని సమయంలో నిత్యావసర సరుకులు ఇచ్చే వారని, వాటిని సైతం ప్రభుత్వం తగ్గిందని టిడిపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు.

## నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**



నేడు రొంపిచెర్ల మండలంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున ట్లు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్ తెలిపారు. ఆయన ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంత్రి పర్యటనపై సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్‌ల తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి రొంపిచెర్లలో రూ. 2. 2 కోట్లతో నిర్మించిన షాదీమహల్ ను, చిన్న మసీదు వీధిలోని మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో నాగరాజు, వీఆర్వో లు వెంకటరమణ, శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్సీపీ నాయకులు కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, బావాజాన్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీలేరు బలిజ సంఘం కార్తీక వనభోజన మహొత్సవం



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని బోనంవారి పల్లి బస్ స్టాప్ ఎదురుగా వున్న మామిడి తోటలో కార్తీకమాస వన సమారాధన కార్యక్రమం ఆదివారం పీలేరు బలిజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మొదటగా తులసి, ఉసిరి చెట్లకు పూజ చేశారు. అలాగే గోపూజ నిర్వహించారు. బలిజ కుటుంబీకుల పరిచయ కార్యక్రమం జరిగింది. అలాగే వివిధ రంగాలలో ప్రముఖులు, వాళ్ల కుటుంబీకుల వివరాలు తెలియజేస్తూ ఒకరిని ఒకరు ఆత్మీయ పరిచయ కుల ఐక్యత అవసరాలను చర్చించుకున్నారు. భవిష్యత్తులో ఈ సంఘ కార్యక్రమా లను నిర్వహించుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తీర్మానించారు.ప్రముఖు లను పరిచయం చేస్తూ వారు కుల అభివృద్ధికి, సంఘ అభివృద్ధికి తమ వంతు సహకారము సహాయము, సేవ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు రామచంద్ర, ఎంఈఓ పోకల తాతయ్య, ఉపాధ్య సంఘ నాయకుడు పోతంశెట్టి రమేష్, శ్రీరామ్, సుధాకర్, వై.వి రమణ, చక్రధర్, లక్ష్మీకర్, కామిశెట్టి సుధాకర్, మనోహర్, మధు, హరీష్, జగన్మోహన్, మధు, నాగేంద్ర, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# చల్లవారిపల్లి గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారికి కుంబాబిసేకం

### - కుంభాభిషేకంలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి నాని



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**

రామచంద్రాపురం మండలం, సొరకాయలపాలెం పంచాయతీ, చల్లవారిపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ ఆలయం నిర్మాణం చేసి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి రంగ రంగ వైభవంగా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కుంభాభిషేకానికి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి స్వాగతం పలికారు. శ్రీ ముత్యాలమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, ప్రత్యేక ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు పులివర్తి నాని పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ముందుగా చల్లవారిపల్లి గ్రామానికి చేరుకున్న పులివర్తి నాని కి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి, దుశ్యాలవలతో సత్కరించి ఎనలేని అభిమానాన్ని చాటుకున్నారు. యువత బాణాసంచాతో, డప్పుల మోతలతో పురవీధులలో హోరెత్తించారు. ఆలయ పూజారి, కమిటీ సభ్యులతో కలిసి పూర్ణకుంభంతో పులివర్తి నానికి ఘన స్వాగతం పలికారు. శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలను అందజేసి ఇష్టకామ్యాతి పలసిద్ధిరస్తు, మనోవాంఛాఫల సిద్ధిరస్తు, పునర్ దర్శన ప్రాప్తిరస్తు... అంటూ నానిని దీవించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు నానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పులివర్తనాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్నబాబు, రామచంద్రపురం మండల టిడిపి సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఉమాపతి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రామిరెడ్డి, గిరిధర్ రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, చంద్రబాబు యాదవ్, మోహన్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## చిన్నపాండూరు,యానాదివెట్టు పంచాయతీలలో వికసిత భారత్ సంకల్ప యాత్ర

### - డిజిటల్ స్క్రీన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయికి తీసుకెళ్తున్న వైనం



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**

కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను సామాన్యులకు సైతం తెలియజెప్పడానికి ప్రతి పంచాయతీలో వికసిత భారత సంకల్ప యాత్రను వరదయ్యపాలెం మండలంలో ఘనంగా ప్రారంభించారు.చిన్నపాండూరు సర్పంచ్ శ్యామల,ఉపసర్పంచ్ దేవెళ్ల మహేంద్ర,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామర్ల హరి,స్థానిక బీజేపీ నాయకులు,యానాదివెట్టు పంచాయతీలో బీజేపీ సత్యవేడు నియోజకవర్గం కన్వినర్ ముని సుబ్రహ్మణ్యం పాల్గొని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించి,దేశభక్తి గీతాలు ఆలపించారు. సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేశారు.ప్రత్యేక డిజిటల్ స్క్రీన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం పథకాలు తెలిపే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వికసిత భారతం మా సంకల్పం, ఆంధ్రప్రదేశ్ అభివృధ్ధిపై చిత్తశుద్ధి, 'గిరిజన సమాజాలకు' గౌరవం... హక్కులు... అవకాశాలు కల్పిస్తూ వ్యక్తులకు పట్టా హక్కులు ప్రధానం,గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ,ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలల్లో,విద్యార్థులకు ప్రవేశం, జాతీయ సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు.పేదల కోసం కనీస సదుపాయాల కల్పన లో భాగంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరు,తద్వారా ఆంధ్రప్రదేశ్ మహిళలకు వంటింటి పొగ నుంచి విముక్తి,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(గ్రామీణంపట్టణ)కింద పేదల సొంతింటి కల సాకారం, కొళాయి కనెక్షన్ల ద్వారా ప్రజలకు సురక్షత మంచినీటి సరఫరా చేపడుతున్నారన్నారు.సాధికారతపై మహిళలకు భరోసా కింద ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్లు,పీఎం ముద్ర యోజన(38%మహిళలకే), పీఎం ఆవాస్ యోజన-గ్రామీణ్, సుకన్య సమృద్ధి యోజన, నిజమైన పౌష్టికతతో దేశానికి వెలుగు చేపట్టారాన్నారు.ప్రపంచం లోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్, పీఎం జనారోగ్య యోజన ద్వారా ఏటా/కుటుంబానికి/?5లక్షల విలువైన ఆరోగ్య భీమా రక్షణ, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాల(ఏబిహెచ్ఎ)సృష్టి,పీఎం భారతీయ జనౌషదీ పరియోజన ద్వారా అందుబాటు ధరలతో నాణ్యమైన మందుల లభ్యత, పనిచేస్తున్న జనౌషదీ దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనగారిన వర్గాలకు సామాజిక భద్రత ద్వారా పీఎం జన్-ధన్ యోజన,ప్రజలకు ఆర్థిక సార్వజనీనత కల్పన లక్ష్యంగా బ్యాంకు ఖాతాలు ప్రారంభం, పీఎం సురక్ష భీమా యోజన ద్వారా ఏటా నవీకరణ పద్ధతిలో ఏడాది పాటు జీవిత భీమా రక్షణ పాలసీల నమోదు, అటల్ పెన్షన్ యోజన కింద చందాదారుల నమోదు,పీఎం స్వానిధి యోజన ద్వారా నిర్వహణ మూలధనం కింద ఋుణ సౌలభ్యం కల్పించామన్నారు.రైతు సంక్షేమానికి భరోసా ద్వారా ఏడాదికి ?6000/- వంతున ప్రత్యక్ష ఆదాయ మద్దతుగా సాయం, పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ప్రయోజనం,కిసాన్ సమృద్ధి కేంద్రాల ఏర్పాటు చేశారని అన్నారు.ఆహార భద్రతకు భరోసా ద్వారా పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచిత ఆహార దాన్యాల పంపిణీ చేశారన్నారు.చారిత్రక ప్రదేశాల పునరుద్ధరణ ద్వారా స్వదేశీ దర్శన్ పథకం,ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత సర్క్యూ ట్ కల్పించారన్నారు.అంకుర భారతం ద్వారా అంకుర సంస్థలు ఏర్పాటు,వ్యవస్థాపకత ధోరణికి ప్రోత్సాహం,సరళ నిబంధనలు.. సముచిత ప్రక్రియలతో చట్టపరమైన చేయూత,మహిళల యాజమాన్యంలో అంకుర సంస్థలు ఏర్పాటు జరిగిందని అన్నారు.చోదకశక్తిగా స్వయం సమృద్ధభారతం ద్వారా పొడవైన జాతీయ రహదారులు నిర్మాణం, ప్రాంతీయ అనుసంధానంతో నవ శకారంభం అయిందన్నారు.ఉడాన్ ద్వారా దేశ సామాన్య పౌరుల విమాన యానం,సాధారణ పౌరుల ఆకాంక్షలు సఫలం అయిందన్నారు.ప్రగతి పదాన దూసుకు పోతున్న రాష్ట్రములో రైల్వే స్టేషన్ల అదునీకరణ-వందేభారత్ రైళ్ల నిర్వహణ చేశారన్నారు.కేంద్ర ప్రభుత్వ బ్రోచర్లను,2024 క్యాలెండర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మురళినాయుడు,బీజేపీ మండల అధ్యక్షుడు వేలూరు పురుషోత్తం, వికసిత భారత్ సంకల్ప యాత్ర జిల్లా ఇంచార్జి టీ సిద్దలయ్య, బీజేపీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పి సుదర్శన్ నాయుడు,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి వి బాబు రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు వై వాసురెడ్డి,జిల్లా యువ మోర్చా కార్యదర్శి కే ఢిల్లీ ప్రకాష్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వి సూర్యనారాయణ,మండల కిసాన్ మోర్చా కార్యదర్శి యం రాంబాబు,మండల ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు యస్ గోపి,నాగరాజు,చిన్నపాండూరు,యానాది వెట్టుకు చెందిన సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్‌లకు శిక్షణా కార్యక్రమం

## - అత్యధిక మెజారిటీతో గెలవడమే జనసేన టిడిపి లక్ష్యం

### - జనసేన ఇంచార్జి యుగంధర్



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:**

కార్వేటి నగరం మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్లకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ ఓటర్లను పోలింగ్ బూతులు వరకు వెళ్లి, ఓటు వేసే వరకు ఎలా సన్నద్ధం చెయ్యాలని వివరించారు. దొంగ ఓట్లను ఎలా అరికట్టాలి, పోలింగ్ బూత్లలో ఏ విధంగా ప్రవర్తించాలి, వైసిపి దౌర్జన్యాలను ఏ విధంగా ఎదుర్కోవాలి, ఉదయం పూట మాక్ పోలింగ్ ఎలా నిర్వహిస్తారు,పోలింగ్ అయిన వెంటనే బ్యాలెట్ బాక్సులను ఎలా తరలిస్తారు అనే అంశాలకు సంబంధించి బూత్ కమిటీ ఏజెంట్లకు క్షుణ్ణంగా వివరించారు.ఒక మనిషి ఒక విలువ అదే ఒక ఓటు దానిని సక్రమ పద్ధతిలో వినియోగించాలని ఓటర్లను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులను స్వాగతిస్తున్నారని, ఇద్దరు ప్రభుత్వం కోసం ప్రజలు పరితపిస్తున్నారని, జనరంజక పాలన అందించటం ఖాయమని తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఈసారి జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవడమే జనసేన టిడిపి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్సులు వెంకటేష్, లోకేష్, యువజన కార్యదర్శి అన్నామలై, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, జిల్లా కార్యక్రమం కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శులు దేవేంద్ర, హరీష్, మండల ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మండల కార్యదర్శి మోహన్, కొట్టారువేడు పంచాయితీ అధ్యక్షులు వినోద్, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహేంద్ర, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్,రవి,కార్వేటి నగర్ మండల కార్యదర్శి మురళి, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు ముని రత్నం శెట్టి, జనసేన పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# పలు ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

## - ముఖ్యఅతిథిగా హాజరైన

## జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు

**వి.కోట, మేజర్‌న్యూస్:**

వి.కోట మండలానికి సంబంధించి ఈరోజు కృష్ణాపురం సచివాలయ పరిధిలో రూ.40లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని,రూ.21.8 లక్షలతో నిర్మించిన డా,వై.యస్.ఆర్ రైతు భరోసా కేంద్రం భవనాలను మరియు గోనుమాకులపల్లి సచివాలయ పరిధిలో రూ.21.8 లక్షలతో నిర్మించిన నూతన డా, వై. యస్.ఆర్ రైతు భరోసా కేంద్ర భవనాన్ని మరియు కుంబార్లాపల్లి సచివాలయ పరిధిలో రూ.21.8 లక్షలతో నిర్మించిన నూతన డా, వై.యస్.ఆర్.రైతు భరోసా కేంద్ర భవనాన్ని మరియు ఓగు సచివాలయ పరిధిలో రూ.21.8 లక్షలతో నిర్మించిన నూతన డా, వై.యస్.ఆర్ రైతు భరోసా కేంద్ర భవనాన్ని మరియు బి.సి.పల్లి సచివాలయ పరిధిలో రూ.21.8లక్షలతో నిర్మించిన నూతన డాక్టర్ వై.యస్.ఆర్ రైతు భరోసా కేంద్ర భవనాన్ని జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు మరియు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది.అలాగే ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల మరియు జీవనోపాధి మెరుగుదల ప్రాజెక్ట్ ద్వారా వి.కోట రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం (ఏ పి మాస్),కొరకు ఉద్యాన శాఖ ద్వారా 90శాతం రాయితీ తో నిర్మించబడిన వ్యవసాయ ఉత్పాదకాల విక్రయ కేంద్రంను ప్రారంభించడం జరిగింది.సి.యం. జగనన్న రైతుల సంక్షేమం కోసమే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు.వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి రైతులకు సరైన సూచనలు సహకారాలు అందించడానికి రైతు భరోసా కేంద్రాలు తోడ్పడతాయి.రైతులకు పెట్టుబడి సహాయంగా 13.5 వేల రూపాయలు అందచేసి, కొన్ని పరిస్థితుల్లో పంట నష్టం వస్తే పంటల భీమా ద్వారా పరిహారాన్ని అందజేస్తున్నారు ఈ విధంగా వ్యవసాయ రంగాల్లో అన్ని విధాలుగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుఉంది.ఎమ్మెల్యే యన్.వెంకటే గౌడ మాట్లాడుతూ చిన్న చిన్న పనులకు కూడా మండలాలు,జిల్లా కేంద్రాల చుట్టూ తిరిగే పని లేకుండా సచివాలయాల్లోని 530కు పైగా సేవలను అందుబాటులోనికి తీసుకువచ్చారన్నారు.గ్రామ స్వరాజ్యం.. మహాత్మా గాంధీజీ కల.. అనే మాటలు 70 ఏళ్ల నుంచి వింటూనే ఉన్నాం.ఆ మాటలను నిజం చేస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా పరిపాలన ప్రజల గుమ్మం ముందుకే వచ్చింది.గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పడి నేటితో మూడున్నర



సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కులం చూడం, మతం చూడం.. పార్టీలు చూడం.. రాజకీయాలు చేయం..ఎన్నికలకు ముందు జగనన్న చెప్పిన మాటలు.మూడున్నర సంస్థల క్రితం చెప్పిన మాటలుకు కట్టుబడి ముఖ్యమంత్రి వై.యస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాలకు శ్రీకారం చుట్టారు.కొందరు ఎంపీటీసీలుగా,సర్పంచ్‌లుగా, సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేసిన వారుసైతం పరీక్షలు రాసి గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగాల్లో చేరారు.వారంతా మెరిట్ ఆధారంగానే ఉద్యోగాల్లో నియమితులయ్యారు.దేశానికి, రాష్ట్రానికి యువత విలువ తెలిసిన ఓ యువ ముఖ్యమంత్రి ఇచ్చిన చిన్న బహుమానం ఈ గ్రామ సచివాలయాలు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచులు,యం.పి.పి. యువరాజు,మండల కన్వీనర్ బాలగురునాథ్,జిల్లా పరిషత్ సలహాదారుడు గౌస్ బాషా, వైస్.యం.పి.పిలు లక్ష్మారెడ్డి,తమిమ్ ఖాన్, సింగల్ విండో ప్రెసిడెంట్ గోపిరెడ్డి, మండలంలోని యం.పి.టి.సిలు, సర్పంచులు,వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, మండల పంచాయితీ నాయకులు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

---

### శ్రీకృష్ణ ఆశ్రమంలో

## భక్తి శ్రద్ధలతో కార్తీక వన భోజనం



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**

వరదయ్య పాలెం మండలం, తొండంబట్టు పంచాయతి లోనీ అంబికాపురం గ్రామంలో శ్రీకృష్ణాశ్రమమం నందు కార్తీక మాసం సందర్భంగా కార్తీక దామోదర స్వామికి పూజచేసి వన భోజన కార్యక్రమం నిర్వహించినారు.పేరం వెంకటసుబ్బానాయుడు,బంగారు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గోపూజ,ఉసిరి (నెల్లి)చెట్టుకు పూజ,కార్తీక దామోదర స్వామికి పూజలు నిర్వహించి, వనభోజనం కార్యక్రమం నిర్వహించారు.శ్రీరామకృష్ణమూర్తి కార్యక్రమం విశిష్టతను తెలియజేసి పూజలు జరిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### 17న గాండ్ల సంఘం ఆధ్వర్యంలో

## కార్తీక వనభోజన కార్యక్రమం



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:**

17న చిత్తూరులో జరిగే గాండ్ల సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం సంబంధించి కార్వేటినగరం లోజరిగిన కార్తీక మాసం వన భోజనకార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు. వనియులు గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉండే గాండ్ల సంఘం అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘ నాయకులు భోపేష్ గోపినాధ్, మరియు మండల అధ్యక్షులు. మోహన్, బాలకృష్ణ శెట్టి. బాలాజీ. రమేష్. మొగిలి. మధు. మొదలగు వారు పాల్గొన్నారు.

### మొదటి ఘాట్‌లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి

## వైభవంగా ప్రత్యేక అభిషేకం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని నడకమార్గం చెంత వెలసివున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి వైభవంగా ఆదివారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో స్వాతి తిరునక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో మూలమూర్తికి ఉదయం అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

### అండగా ఉంటాము

## భరత్ ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించండీ

**కుప్పం,మేజర్ న్యూస్:**

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఎన్టీఆర్ కాలనీ, ఫిష్ కాలనీ, షికారి కాలనీ,హరిజనవాడ వార్డులో శనివారం ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గమ్మ మాట్లాడుతూ కుప్పం ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటికి వెళ్ళి పసుపు కుంకుమ అందించి కోరుతున్నామని తెలిపారు. దుర్గమ్మకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.




# నేను విన్నాను కన్నాను చూశానని పలికి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారు: అగ్రిగోల్డ్ బాధితులు

చంద్రగిరి మేజర్ న్యూస్ : కాయ కష్టం చేసి కడుపుకు తినో తినకనో కూడపెట్టిన డబ్బులను అగ్రిగోల్డ్ కంపెనీలో ఇంటి స్థలాల కోసం డబ్బులు వెచ్చించి మోసపోయిన రైతులు 2017 వ సంవత్సరంలో దీక్ష చేస్తుండగా దీక్షా శిబిరానికి జగన్మోహన్ రెడ్డి వచ్చి వారిని పరామర్శించి నేను విన్నాను నేను కన్నాను నేను చూశానని మీకు నేను అధికారంలోకి రాగానే న్యాయం చేస్తానని నమ్మబలికి ప్రస్తుతం నిండా ముంచేసారని అగ్రిగోల్డ్ బాధితులు ఆవేదన వెళ్ళగక్కారు. చంద్రగిరి మండలం ముంగిలిపట్టు ఎం. కొత్తపల్లి సమీపంలోని అగ్రిగోల్డ్ వెంచర్ల వద్ద ఆదివారం గణేష్ వనం ఫ్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సత్యాగ్రహ దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ వనం ఫ్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ 2013 సంవత్సరంలో కంపెనీ చెప్పిన సదుద్దేశంతో దాదాపు 400 ప్లాట్ లకు డబ్బులు కట్టి ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాక తామంతా అగోరిస్తున్నామని హైకోర్టులో కేసు వేసామని ప్రస్తుతం వేలూరు న్యాయస్థానంలో కేసు నడుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. జగనన్న కాలనీ అని చెప్పి వేల ఎకరాల భూమిని కోట్ల మంది లబ్ధిదారులకు ఇస్తున్నారే కానీ గణేష్ వనంకు సంబంధించి న్యాయం చేయలేదన్నారు. గణేష్ వనం కు సంబంధించి మిగతా వెంచర్స్ ఏం ఉన్నాయో సుమారు 20వేల మంది కస్టమర్లు రిజిస్ట్రేషన్ కావాల్సిన వారు ఉన్నారని పేర్కొన్నారు. దాదాపు 750 కోట్ల రూపాయలు కోర్టు ఖాతాకు వస్తాదనే భావించిన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి మా ఆవేదనను విన్నవించాలని అనేక పర్యాయాలు ప్రయత్నించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మా వైపు కన్నెత్తి చూడలేకపోవటం దురదృష్టకరమన్నారు. బాధితులంతా లక్షల సంఖ్యలో ఉన్నామని వారికి ఒక్కొక్కరికి సుమారు 5 ఓట్లు ఉన్నా రానున్న ఎన్నికల్లో అగ్రిగోల్డ్ బాధితులకు ఎవరు న్యాయం చేస్తారో వారికే తమ ఓట్లు చేస్తామని ఖరాకండిగా చెప్పారు.

### తిరుపతి అబ్బాయి..యుకె అమ్మాయి.

# ఖండాంతరాలు దాటిన ప్రేమ పెళ్లి

## వివాహ వేడుకకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరు.

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : ఇటీవల ప్రేమ పెళ్లిళ్లు ఖండాంతరాలు దాటుతున్నాయి. విదేశాల్లో ఉద్యోగాలు చేయడానికి వెళ్తోన్న మన తెలుగు కుర్రాళ్లు.. అక్కడి అమ్మాయిల ప్రేమలో పడుతున్నారు.. ఆ తరువాత పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుని ఒక్కటవుతున్నారు. ఇదే తరహాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగ రీత్యా యునైటెడ్ కింగ్ డమ్ (యుకె)కు వెళ్ళిన తిరుపతి అబ్బాయి అజయ్ ఆ దేశ పౌరురాలు సిమోనె తో ప్రేమలో పడ్డాడు. పెద్దల అంగీకారంతో ఖండాంతరాలు దాటిన ఈ ప్రేమ పెళ్లికి టీటీడీ శ్రీ పద్మావతీ కళ్యాణ మండపం బ్లాక్ -2 వేదికైంది. పెద్దల సమక్షంలో వీరి వివాహం హిందూ సంప్రదాయం ప్రకారం ఆదివారం వేడుకగా జరిగింది.

## వివాహ వేడుకకు తుడా ఛైర్మెన్ హాజరు

తనకు చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ కుమారుడు అజయ్.. అంతే కాకుండా ఒకే వయస్సు వారు కావడంతో స్నేహితుడు కావడంతో వివాహానికి తుడా ఛైర్మెన్ హాజరయ్యారు. వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరో తనయుడు హర్షిత్ రెడ్డి కూడా వివాహానికి హాజరయ్యారు. ఆదివారం ఉదయం వేకువజామున శుభముహూర్తామ వధూవరులు హిందూ సాంప్రదాయం ప్రకారం జరిగిన వివాహ బంధంతో ఒక్కటయ్యారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి రాక పట్ల ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, వరుడు అజయ్ సంతోషం వ్యక్తం చేశారు.



# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం సందర్భంగా వనభోజనం

**– శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



వనభోజనం కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నేతలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భరద్వాజ తీర్థంలో పవిత్రమైన కార్తిక మాసం సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ,శ్రీకాళహస్తీశ్వర స్వామ దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా భరద్వాజ తీర్థంలో దేవస్థాన ప్రధాన అర్చకులు ఉసిరి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు సమర్పించారు. అనంతరం దేవస్థానం ఏర్పాటుచేసిన వనభోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ దేవస్థానం పాలక మండలి సభ్యులు సాధనమున్న, బుల్లెట్, జై శ్యామ్, రమాప్రభ, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు శ్రీదేవి, చింతామణి పాండు, జూలకంటి సుబ్బారావు,అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూక రత్నమ్మ డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య, ఏఈఓ ధనపాల్, లోకేష్ రెడ్డి, సతీష్ మాలిక్, డి ఈ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ శ్రీహరి, విజయ సారధి, నాగభూషణం,ఏఈ రాజేశ్వరి, కిషోర్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, పవన్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లు, ప్రతాప్, బాలాజీ, సూర్య ప్రసాద్, ఏపీఆర్వో పార్థసాదిరెడ్డి, రాజేష్, వేద పండితులు అర్ధగిరి, అర్చకులు రాకేష్ శర్మ దేవస్థానం సిబ్బంది, ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం

**– శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి , తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం గురుమూర్తి,**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ఏపీ సీడ్స్ లో జరిగిన రైతులు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, ఐపి టి ఎఫ్ శాస్త్రవేత్త డాక్టర్ మోహన్ కృష్ణారెడ్డి, అధికారులు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన స్టాల్, డ్రిప్ ఇరిగేషన్ స్టాల్స్, ప్రకృతి వ్యవసాయానికి కావాల్సిన కషాయాలకు సంబంధించి ఇప్పుకో బయో పెస్టిసైడ్స్ కు సంబంధించిన స్టాల్స్, కంపెనీకి సంబంధించిన పెస్టిసైడ్ పేస్టు స్టాల్ ను సందర్శించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రైతులతో రసాయనిక సేంద్రియ ఎరువులు వాడకంపై అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా ఐపిటిఎఫ్ పోస్టర్ను విడుదల చేసి రైతులకు ఉపయోగకరంగా ఉండే కిట్లను అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ, రైతులు పండించే పంటల మీదనే ప్రజల ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని, ప్రాంతాలను బట్టి నేల స్వభావాన్ని బట్టి రైతులు పంటను పండించాలని రసాయన పురుగు మందులు వాడటం వలన వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయన అవశేషాలు ఉండిపోవడం వల్ల ప్రజలకు అనారోగ్యం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి మనం తీసుకునే ఆహారము రైతులు నుండి వస్తుంది కాబట్టి వారు సహృదయంతో ప్రకృతి వ్యవసాయం వైపు శాస్త్రవేత్తలు చెప్పేది విని వారి సలహాలు సూచనలతో ముందుకెళ్లాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి వినియోగదారు పర్యావరణ అనుకూలమైన పురుగులు మందుల సూత్రకర్ణ పద్ధతుల ప్రచారంపై రైతులకు అవగాహన సదస్సు శిక్షణ శిబిరం నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంట వల్లనే మనమందరం ఆరోగ్యంతో జీవించగలమని అన్నారు. గతంలో నా చిన్నతనంలో మా పెద్దవాళ్లు ఆవు పేడ ఎరువు , వృక్ష సంబంధ వ్యర్థాలు మురగపెట్టి ఎరువుగా తయారు చేసి దాన్ని పొలాల్లో చల్లి పంట పండించే వాళ్ళు దానివల్లనే ఈరోజు మన పెద్దలు ఆరోగ్యకరంగా 80 నుండి 90 సంవత్సరాలు బతికే జీవించగలిగారని కానీ మన తరానికి వచ్చేసరికి 15 20 సంవత్సరాలు వరకు పురుగులు మందు లేకుండా వ్యవసాయం చేసే వాళ్ళమని తర్వాత పురుగు మందులు ఎరువులు ఎక్కువగా వాడటం ప్రారంభించామని దిగుబడి సంపాదన కోసం చేసిన ఈ ప్రయత్నం ఫలించింది కానీ ఆరోగ్యపరంగా చాలామంది నష్టపోయారని ఆయన అన్నారు. ఇప్పటి పిల్లలు పరిస్థితి అయితే పుట్టడమే కెమికల్ ఎరువులు పురుగులు మందులు వేసిన ఆహారాన్ని తింటున్నారని అందువల్లనే ఈరోజు పిల్లలు నుండి అనారోగ్యం సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు.

కావున రైతులందరూ సహృదయంతో ఆలోచించి తమ పంటలు ఒక్క వంతు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.మందుల వాడకం ద్వారా వచ్చే దిగుబడి కంటే సేంద్రీయ వ్యవసాయం ద్వారా వచ్చే పంట ఆదాయం అధికంగా ఉందని,ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా వచ్చే పంటను మనం ఆహారంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, కలుషిత ఆహారం తీసుకొని అనారోగ్యాలపాలై ఆస్పత్రిలో డబ్బులు, విలువైన సమయం వృధా చేసుకునేకంటే ముందే సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటూ ఇతరులకు ఆదర్శంగా ఉంటా మని అన్నారు.పూడికి సంబంధించిన శ్యామ్ అనే రైతు ప్రకృతి వ్యవసాయం ద్వారా 30 ఎకరాలల్లో పండిస్తున్నారని అతని దగ్గర ధాన్యం కొనుక్కోవడానికి జనాలు పోటీలు పడుతున్నారని కాబట్టి ఆరోగ్యంతో పాటు సంపద కూడా ప్రకృతి వ్యవసాయంలో సహాయపడుతుందని అతను నిరూపించాడు అన్నారు కావున అతని సలహాలు సూచనలుతో ప్రకృతి వ్యవసాయంలో అందరూ ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీ గొర్రెల మేకల పెంపకదారుల ఫెడరేషన్ చైర్మన్ ప్రకాష్ యాదవ్, ఉన్నం వాసు నాయుడు,జడ్పీటీసీ సుబ్బారెడ్డి, ముత్యాల పార్థసారథి,వయ్యాల కృష్ణారెడ్డి, బత్తి రెడ్డి,మనీ నాయుడు,ప్రభాకర్ రెడ్డి,రమణయ్య యాదవ్, వడ్లతంగాల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, చంద్రయ్య నాయుడు,రెడ్డి శేఖర్ ,భాస్కర్, సుమతమ్మ,శివ కుమార్ యాదవ్, పటాన్ ఫరీద్, పసల కృష్ణయ్య, పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ గృహప్రవేశానికి హాజరైన రాజేష్



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ కొండ కింద పల్లి గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ ఏఈ షణ్ముగ రెడ్డి గృహప్రవేశానికి ఆదివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ నేత నూక తోటి రాజేష్ హాజరయ్యారు. గృహప్రవేశంలో జరిగిన సత్యనారాయణ వ్రతంలో పాల్గొని పూజలు చేశారు. రాజేష్ వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రేపు నాయి బ్రాహ్మణ కార్తీక వనభోజన మహోత్సవం

### - నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర్



తిరుపతి, మేజర్ న్యూస్ : కార్తిక మాసోత్సవమును పురస్కరించుకొని ఈ నెల 12వ తేదీ తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం, సేవా సంఘం 23వ వార్షికోత్సవం ఆధ్వర్యం లో కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించనున్నట్లు నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు సిబ్యాల సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గ పరిధిలోని నాయి బ్రాహ్మణుల కుటుంబాలు అందరినీ ఒకచో ట చేర్చి సంబంధ బాంధవ్యాలను మరింత పెంపొందించేందుకు, అలాగే పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 12వ తేదీ మంగళవారం అవిలాల చెరువుకు సమీపంలో ఆకుల సుబ్రహ్మణ్యం వారి తోటలో ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు చెప్పారు. అలాగే నాయి బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన ముగ్గుల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలకు ఆటల పోటీలు, సంగీత కచేరి నిర్వహించినట్టు పేర్కొన్నారు. అలాగే ఉదయం 10 గంటలకు కార్తీక మాస వాయిద్య నాదనీరాజనం కార్యక్రమాన్ని ప్రముఖ వాయిద్య కళాకారులచే నిర్వహిస్తామని పేర్కొన్నారు. కావున తిరుపతి నియోజకవర్గ పరిధిలోని నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరూ ఈ కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమానికి హాజరరై మనలోని ఐక్యతను చాటి జయప్రదం చేద్దాం అని సుధాకర్ తెలిపారు.

## ముగిసిన రాష్ట్ర జూడో చాంపియన్షిప్

### - ఛాంపియన్ గా సత్యసాయి జిల్లా - 3 స్థానానికి పరిమితమైన తిరుపతి జిల్లా



తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ చెవిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మెమోరియల్ గా నిర్వహించిన రాష్ట్ర జూడో చాంపియన్షిప్ ఆదివారం ముగిసింది. ఆంధ్రప్రదేశ్ సబ్-జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో ఛాంపియన్ షిప్ పోటీల్లో బాలురు బాలికల ఛాంపియన్ షిప్ లను శ్రీ సత్యసాయి జిల్లా 8 బంగారు పతకాలతో కైవసం చేసుకొగా, 2వ స్థానం అనంతపురం జిల్లా 6 బంగారు పతకాలు, తిరుపతి జిల్లా 2 బంగారు పతకాలను సాధించింది. రాష్ట్ర అధ్యక్షులు ఆనం రామకిశోర్ రెడ్డి, రాంబాబు, కెయన్.బాబు, చిత్తూరు జిల్లా కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, జమిల్, నాగార్జున, జయసింహలు మెమెంటోలు అందజేశారు. బంగారు పతకాలు సాధించిన 18 మంది బాలబాలికలు ఈనెల 15 నుండి కేరళలో జరుగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడాకారులకు భోజనాలు అందజేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా జూడో సంఘం అధ్యక్షులు రాజేష్, ఆర్థిక సాయం చేసిన పిలిప్స్ ఐటి మేనేజర్ ఆదినారాయణ రావు, జిల్లా ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

చంద్రగిరి, మేజర్ న్యూస్ : చంద్రగిరి పట్టణం స్వర్ణముఖి నగర్ లో ఉన్న బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. తిరుపతి మారుతి హాస్పిటల్ వారిచే నిర్వహించిన వైద్య శిబిరంలో 200 మందికి పైగా ఉచితంగా రోగులు వైద్య పరీక్షలు చేసుకున్నారు. గుండె, కిడ్నీ, సాదరణ వచ్చే జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్లూమింగ్ బర్డ్స్ స్కూలు కరస్పాండెంట్ హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని మా పాఠశాలలో నిర్వహించిన మారుతి హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు అన్నారు. వైద్య పరీక్షలో చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, చంద్రగిరి పట్టణ ప్రజలకు మందులు ఉచితంగా పంపిణీ చేశామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మారుతి హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ నరసింహ, డాక్టర్ సాయిరాం, డాక్టర్ జాన్ చౌదరి, మరియు ఆస్పత్రి సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో మహా ప్రస్థానం కోసం అంబులెన్సు ఏర్పాటు చేయండి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మహా ప్రస్థానం కోసం అంబులెన్సు అందుబాటులో ఉంచాలని జాతీయ వినియోగదారులు హక్కుల కమిషన్ రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, ఫుడ్ అండ్ సేఫ్టీ హెల్త్ కో-ఆర్డి నేటరు హరీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముక్కంటి ఆలయానికి సంబంధించి రెండు అంబులెన్సులు ఉన్నాయని... అందులో ఒకటి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి కేటాయించాలని వారు కోరారు. ఈ సమస్యను ఇప్పటికే శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహాప్రస్థానం కోసం అంబులెన్సును ఏర్పాటు చేయడానికి వారందరూ సానుకూలంగా స్పందించారన్నారు. వారు హామీ ఇచ్చి సుమారు నెల రోజులు అవుతున్నప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో అంబులెన్సు అందుబాటులో లేకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అనారోగ్యంతో ఎవరైనా తుదిశ్వాస విడిచితే ప్రైవేటు అంబులెన్సులను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ప్రైవేటు అంబులెన్సుల వారు రూ.వేలకు వేలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ భారం పేదలు భరించలేక పోతున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో పురపాలక సంఘం వారు శవాలను తరలించాల్సి వస్తోందన్నారు. ఈ దారుణ పరిస్థితులు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధుల దృష్టికి రావడంతో పెద్దల దృష్టికి తీసుకెళ్లాల్సి వచ్చిందన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఇకనైనా స్పందించి మానవతా దృక్పథంతో ఆలోచించి మహాప్రస్థానం కోసం ఆలయ అంబులెన్సు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మానవ హక్కుల పరిరక్షణతో సమాజ శ్రేయస్సు : జ్యుడీషియల్ బిడ్జి



తిరువతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : మానవ హక్కుల పరిరక్షణతో సమాజ శ్రేయస్సుకు దోహదమని ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పట్ల అవగాహన కలిగి వాటి సాధన చైతన్యవంతులు కావాలని రాజంపేట జ్యుడిషియల్ జడ్జి పసుపులేటి శంకర్ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ సుధామయి ఆధ్వర్యంలో ఆదివారం రైల్వే కాలనీలోని సరస్వతీ శిశుమందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. రాజ్యాంగం ద్వారా మానవ హక్కులను కల్పించి హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏర్పాటు చేసుకున్న దేశం మన భారతదేశమని తెలిపారు. నేడు హక్కుల ద్వారా ప్రశ్నించే స్థాయి పెరిగిందన్నారు. స్త్రీమూర్తులు సైతం దేశ స్వేచ్ఛ సాధనలో కీలపాత్ర పోషించారని గుర్తు చేశారు. దేశం, కుటుంబ వ్యవస్థ సుభిక్షతలో మహిళల పాత్ర కీలకమని తెలిపారు. భారతదేశం మనకు అందించిన సంస్కృతి, సనాతన ధర్మాలను కుటుంబంలో పిల్లలకు అందించడంతో పాటు మానవ హక్కుల పట్ల వారిని చైతన్యం కలిగించి మంచి పౌరులు గా తీర్చిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో అసమానతలను విడనాడి సమానత్వం అనే భావన రేకెత్తించడంతో పాటు హక్కుల సాధన పరమాచధిగా ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం రుయా డాక్టర్ రోజారమణి, సరస్వతీ శిశుమందిర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ హేమంత్ కుమార్, సరస్వతీ శిశుమందిరం స్కూల్ కమిటీ ప్రతినిధి కీర్తి వెంకయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు విలువలు, వాటి వినియోగం, ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ నేతలు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ప్రపంచం మానవ హక్కుల దినోత్సవం ఆదివారం మహిళా విశ్వవిద్యాలయం లా విభాగం డాక్టర్ మాధురి పరదేశి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి.భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజనీ, ప్రొఫెసర్ కె.అనురాధ, డీన్ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ %డ% హ్యూమానిటీస్ సి.హెచ్.రాజ గోపాలా రావు, పాల్గొనగా ఒకటవ అదనపు జిల్లా న్యాయాధికారి ఆన్లైన్ ద్వారా జూమ్ మీట్లో హాజరయ్యి మాట్లాడారు. అనేక ఆచరణాత్మక విషయాలను చర్చించారు. భారతీయ శిక్షాస్మృతి, భారతీయ సాక్ష్యం చట్టం, మానవ హక్కుల చట్టం, క్రిమినల్ ప్రక్రియా స్మృతి మరియు అనేక సెక్షన్స్ గురించి వివరించి చెప్పారు. అదే విధంగా అనేక న్యాయ దృష్టాంతాల గురించి మాట్లాడారు. వేగవంతమైన విచారణ, పోలీస్ కస్టడీ, జ్యుడీషియల్ కస్టడీ, ప్రాథమిక నిర్మాణం, న్యాయ సమీక్ష,9వ షెడ్యూల్, కస్తోడియల్ మరణం, మానవ హక్కులు మానవ హక్కుల ఉల్లంఘన పై తెలియజేశారు సీనియర్ ప్రొఫెసర్ డా౹౹ఎసీతా కుమారి మాట్లాడుతూ మానవ హక్కులు ఏ విధంగా అమలులోకి వచ్చాయి, అన్ని మానవ హక్కులు ఎలా ప్రాథమిక హక్కులు కావో వివరంగా చెప్పారు. అనంతరం విద్యార్థినులు తమ ప్రసంగాలతో ఈ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా సునీతా కాణిపాకం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా౹౹ఇందిరా ప్రియదర్శిని, విద్యార్థినులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఇంట్లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

కుప్పం,మేజర్ న్యూస్: కుప్పం పట్టణంలోని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ఇంట్లో అయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజకు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు తరలిరాగా భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడి పూజను ఇంట్లో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు.



## శ్రీవారిని సేవలో రిటైర్డ్ ఐఏఎస్ నిమ్మగడ్డ రమేష్ కుమార్

**తిరుమల, మేజర్‌న్యూస్:**



తిరుమల శ్రీవారిని రిటైర్డ్ ఐఏఎస్ నిమ్మగడ్డ రమేష్ దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకులు మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.. ఆలయ వెలుపలుకు వచ్చిన నిమ్మగడ్డ రమేష్ మీడియాతో మాట్లాడుతూ చాలా కాలం తర్వాత స్వామి వారిని దర్శించే భాగ్యం దక్కిందని, శ్రీవారి దేవస్థానం నిర్వహణ అద్భుతంగా ఉందని కొనియాడారు. పరకామణిని బయటకు తరలించడం ద్వారా చక్కటి వాతావరణం నెలకొందని, ఆ ప్రాంతంలో వేద పఠనం జరుగుతుందని, భగవంతుని వేద పఠనం అత్యంత ప్రీతిపాత్రమైందని నిమ్మగడ్డ రమేష్ అన్నారు.

## శ్రీవారి సేవలో రిటైర్డ్ ఐఏఎస్ ఎల్వీ సుబ్రమణ్యం

**తిరుమల, మేజర్‌న్యూస్:**



తిరుమల శ్రీవారిని రిటైర్డ్ ఐఏఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన ఎల్వీ సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ. తిరుమల క్షేత్ర సాంప్రదాయం ప్రకారం ముందుగా అమ్మవారి ఆశీర్వాదం అందుకుని, భూ వరహా స్వామి వారిని దర్శించి, శ్రీవారి ఆశీస్సులు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. గోశాలలో తయారు చేసిన ఉత్పత్తుల గురించి ఈవో వివరించారని, పరకామణి తరలింపుపై ఈవో చెప్పి, భక్తుల సౌఖర్యాలపై ఈవో వివరించడం సంతోషంగా ఉందన్నారు. టిటిడి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ఈవో పూనుకుంటున్నారని, ధర్మకర్తల మండలి సభ్యులు అంతా ధర్మ ప్రచార కార్యక్రమాలకు పెద్ద ఎత్తున సహాయం చేస్తూ, అందరిలోనూ ధర్మం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.. టిటిడిలో ఇటీవల్ల జరిగిన ఘనటలు చెదురుమదురు ఘటనలు గానే భావిస్తున్నానని, ఇలాంటి ఘటనలు జరగకుండా, పునారావృత్తం కాకుండా సిబ్బంది అంతా జాగ్రత్త వహించాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన భాధ్యత టిటిడిపై ఉందని, భక్తులపై అజాగ్రత్త చూపిస్తే దేవదేవుడి ఆగ్రహంకు గురి అవుతాంమని, భక్తులందరికి కడుపు నిండా, ఆనంద మయంతో భోజనం అందిస్తే తరతరాల ఆశీస్సులు అందుతుందని, టిటిడికి చెడ పేరు రాకుండా మనం అందరం శ్రద్ధ వహించాలన్నారు.

## శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం



**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా వెలసివున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి ఆదివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, విజివో నంద కిషోర్, పెష్కర్,శ్రీ హరి, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి





**పుంగనూరు, మేజర్ న్యూస్:**

రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి పర్యటన చిత్తూరు జిల్లా పుంగనూరు మండలంలో ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఆయన ఆరో ప్లాంట్లు, సచివాలయ భవనాలు ప్రారంభించారు. ముందుగా మండలంలోని హనుమంతరాయ దీన్నే ఆంజనేయ స్వామి పురాతన ఆలయం ను రెండు కోట్లతో పునర్నిర్మాణంతో ఆలయాన్ని ప్రారంభోత్సవం చేసి మంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఉదయం 9 గంటలకు కపాడ మిట్టపల్లి లోని హెల్త్ సెంటర్ ను, ఆరడిగుంట, ఎం సి పల్లె, చంద్రమాకులపల్లిలోని 33 కెవి విద్యుత్ స్టేషన్లను, వనమల దిన్నెలోని సచివాలయం, ఆర్ బి కె హెల్త్ సెంటర్లను, ఏటవాకిలి, మంగళం, ఉలవలదిన్నె లలో ఆర్వో ప్లాంట్లను మంత్రి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అఫ్ పుంగనూరు నోబెల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 31 వ తారీకున నిర్వహించనున్న చిల్డ్రన్స్ ఫెస్టివల్ కార్యక్రమం పోస్టర్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, సిఐ కృష్ణారెడ్డి ,ఎంపీడీవో నారాయణ, ఏఎంసీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## మార్పు కావాలి కాంగ్రెసు రావాలి

### : మాజీ ఎంపీ చింతామోహన్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:**




బంగారుపాళ్యం మండల కేంద్రంలోనీ ఆదివారం మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే కార్యక్రమం మాజీ ఎంపీ చింతామోహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ మాట్లాడుతూ బంగారుపాళ్యం మండలంలో ఇప్పుడు ఉన్న వైసిపి ప్రభుత్వంలో ఏనుగుల బెడద తప్ప ఏమీ అభివృద్ధి జరగలేదని అదే ఇందిరమ్మ ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు భూములు ఇచ్చాము,ఇల్లు కట్టించాము ఇప్పుడు ఈ వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక ఇల్లైన కట్టించార అని అన్నారు.పక్క రాష్ట్రాలైన కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని,అలాగే గృహలక్ష్మీ తరపున 2500రూ ప్రతినెలా మహిళ అకౌంట్లో వేస్తున్నారని,గృహలకు ఉచిత కరెంట్ ఇస్తున్నారని,ఆరోగ్య నిధి కింద 10లక్షల రూపాయలు ఇస్తున్నారు.ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు.మన రాష్ట్రంలో ఒక్కరైనా ముఖ్యమంత్రిని కలిసే అవకాశం ఉందా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పి.భాస్కర్,నియోజకవర్గ సీనియర్ నాయకులు ప్రభాకర్,మాజీ ఎంపిటిసి బేరిపల్లి జయచంద్ర,పరదేసి, మస్థాన్,సురాజ్ తదితరులు పాల్గొన్నారు.

### కాణిపాకం గణనాధుని సేవలో

## ప్రధాన ఆలయ పునః నిర్మాణ దాతలు

**ఐరాల, మేజర్‌న్యూస్:**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని కాణిపాకం ప్రధాన ఆలయ పునః నిర్మాణ దాతలు ఐ కె రవి, గుత్తికొండ శ్రీనివాస్,గొట్టి పాటి రామకృష్ణ ప్రసాద్ లు ఆదివారం ఉదయం దర్శంచుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన విరాళ దాతలకు ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు ,అర్చకులు,వేదపండితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు.తరువాత వేదపండితులు చే అశ్వరచన చేసిన అనంతరం ఆలయ ట్రస్టు బోర్డు,ఛైర్మెన్, ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు,లు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు,చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలోఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాన ఆలయ ద్వారాల వెండి, బంగారు తాపాడాలు

## తయారీని పరశీలించిన దాతలు

**ఐరాల, మేజర్‌న్యూస్:**

కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ప్రధాన ఆలయాన్ని గతంలో పునః నిర్మాణం చేసిన ఐ కె రవి, గుత్తికొండ శ్రీనివాస్, గొట్టి పాటి రామకృష్ణ ప్రసాద్, అనేదాతలు ప్రధాన ఆలయానికి ద్వారాలకు వెండి,బంగారుతో కాణిపాకంలో తయారు చూపిస్తున్న తాపడాలను స్వయంగా ఆదివారం ఉదయం పరిశీలించారు. త్వరగా వెండి,బంగారు తాపడాలు తయారీ పనులు పూర్తి చేయించి ఇస్తామన్నారు. అలాగే ప్రధాన ఆలయ ప్రధాన తూర్పు ద్వారం కూడా వెండితాపడం చేయించడానికి పరిశీలించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ.వెంకటేశు ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వాసు, ఇంజినీరింగ్ శాఖ సిబ్బంది, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.